RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 107 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 9 బుధవారం,జూలై,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 107 | Rangareddy | Editor : Yela.Purushotham | 9 ,Wednsday ,July,2025 | Pages : 4 + | Price : |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## విద్యార్థులకు భద్రత ఏది..?





చౌడాపూర్ మండల ప్రతినిధి జులై 8(నగర నిజం సురేష్):పాఠశాల చుట్టూ పిచ్చి మొక్కలు పెరగడం,ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రవాహరి గోడ స్థితిలా వ్యవస్థలో ఉండడం విద్యార్థుల భద్రతకు ముప్పు కలిగిస్తుంది.పాఠశాల ఆవరణలో,పాఠశాల చుట్టూ ముట్టు పిచ్చి మొక్కలు ఎపుగా పెరిగాయి.దాంతో పాములు,ఇతర విషపురుగులు దానిలో దాగి ఉండే ప్రదేశంగా మార్చుకోవచ్చు.అంతేకాకుండా, విద్యార్థులు ఆడుకునే ప్రదేశాలలో అడ్డంకులు సృష్టించి,ప్రమాదాలకు దారితీస్తుంది.పాఠశాల ప్రాంగణం శుభ్రంగా,సురక్షితంగా ఉండేలా చూడటం చాలా ముఖ్యం.మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో పాఠశాల ప్రావహరి గోడ స్థితిలా వ్యస్థలో ఉండడంతో విద్యార్థులకు భద్రత లేకుండా పొయ్యింది.స్థితిలా వ్యవస్థలో ఉన్న పాఠశాల ప్రవాహరి గోడ విద్యార్థుల పై ఎప్పుడు కూలి పడుతుందో అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని తమ పిల్లలను పాఠశాలకు పంపిస్తున్నారు.పాఠశాల దాటితే చిన్న కుంట మాదిరిగా మోరి ఉంది.అందులో మురుగు నీరు ప్రవహిస్తున్న సమయంలో విద్యార్థులు ఆడుకుంటూ పోయి అందులో పడితే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంది.అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఉన్నత పాఠశాలకు నిధులు రాలేదా వస్తే ఎక్కడ పనులు చేశారంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.పిచ్చి మొక్కల వల్ల దోమలు,ఇతర కీటకాలు వృద్ధి చెంది,విద్యార్థులకు వ్యాధులు సోకే ప్రమాదం ఉంది.పెరిగిన మొక్కలు విద్యార్థులు ఆడుకునేటప్పుడు లేదా నడిచేటప్పుడు గాయపడేలా చేయవచ్చు.పాఠశాల ఆవరణలో అపరిశుభ్రత,చెత్త,పిచ్చి మొక్కలు ఉండటం వలన దొంగతనాలు లేదా ఇతర నేరాలు జరిగే అవకాశం ఉంది.కాబట్టి,పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి,పాఠశాల ఆవరణను శుభ్రంగా,సురక్షితంగా ఉంచాలి.విద్యార్థుల భద్రత,ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని పాఠశాల ప్రవాహరి గోడను బాగుచేయించి,పాఠశాల చుట్టూ ముట్టు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు కోరుతున్నారు.

## జర్నలిస్టుల హక్కుల కోసం "టిడబ్ల్యూజేఎఫ్" కృషి చేస్తుంది

- రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి మైల సైదులు
- పోటాపోటీగా నియోజకవర్గ "టీడబ్ల్యూజేఎఫ్" కమిటీ ఎన్నిక



మహేశ్వరం జులై 08 (నగరనిజం) : జర్నలిస్టుల హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నిరంతరం కృషి చేస్తుందని రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి మైల సైదులు పేర్కొన్నారు.మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యుజేఎఫ్ నూతన కమిటీ కోసం మంగళవారం పోటాపోటీగా ఎన్నికలు నిర్వహించారు. మహేశ్వరం మండల కేంద్రంలోని వత్తుల రఘుపతి కాంప్లెక్స్ లో టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మైల సైదులు ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ నూతన అధ్యక్షుడిగా తడక నర్సింహ్మ, కార్యదర్శిగా కొరివి సురేందర్, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘంలో ఉన్న ప్రతి సభ్యుడు సంఘాన్ని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేయాలని వారు తెలిపారు. జర్నలిస్టులందరూ సమన్వయంతో పని చేస్తే సంఘం మరింత బలోపేతం అవుతుందని వారు ఆకాంక్షించారు. టిడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కందుకూర్ బాలాపూర్ సరూర్ నగర్ మండలాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

## డాక్టర్ గడ్డం శ్రీనివాస్,పీసీసీ రాష్ట్ర నాయకులు, ఓయూ జేపీసీ చైర్మన్ ఆధ్వ ర్యంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి




నగర నిజం న్యూస్ జూలై 8.జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలో వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు అర్పించి ఆయన చేసిన సమాజ సేవలు,తీసుకోచిన సంక్షేమ పథకాలు గుర్తుకు చేసుకొ న్నారు,ఈ సంధర్భంగా పీసీసీ రాష్ట్ర నాయకులు,ఓయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ముఖ్య అథితిగా పాల్గోని ఆయన చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమములు మరియు పాదయాత్ర యొక్కగొప్పతనాన్నిగుర్తు చేసుకొని ప్రసంగించారు, ఈ సందర్భంగా రాబోయె స్టానిక సంస్తల ఎలెక్షన్‌లో అత్యధిక స్థానాలలో మన అభ్యర్తులు గెలిచే విదంగా నిబధతతో పనిచెయ్యాలని సూచించారు ఈ కార్యక్రమములో జవహర్ నగర్ %బాదీజ% సెల్ అద్యక్షులు,పసుపులేటి వీర భాస్కర రావు, సినియర్ కాంగ్రెస్ నాయకులు కె.సత్యనారాయణ, ఒబిసి సెల్ ప్రధాన కార్యదర్శి రేగోటి సురేష్, వెంకటేష్ వొడ్డెర, దామాలా ప్రభాకర్, రింగులనర్సింహులు, మిగత అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గోనడం జరిగింది జోహార్ వైఎస్సార్, జై కాంగ్రెస్, జై భారత్ అంటూ ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 18 నెలలలోనే 500 కోట్లతో దేవరకద్ర నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

- సొంత చెల్లి కవిత ఫోన్ టాపింగ్ చేసిన దుర్మార్గుడు కేటీఆర్
- ఇంకో 10 ఏళ్లు నేనే ఎమ్మెల్యే గా ఉంటా,మీ తాతలు దిగి వచ్చిన నన్ను ఓడించలేరు
- కేటీఆర్,హరీష్ రావు,ఆల వెంకటేశ్వర్ రెడ్డి పై ఘాటు విమర్శలు చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



జులై 8,(నగరనిజం ప్రతినిధి) : మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రులు హరీష్ రావు,కేటీఆర్,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డినల్లమట్టి తరలించిన గజదొంగని,చెక్ డాంల పేరుతో ఇసుక అక్రమ రవాణాచేసి కోట్ల సంపాదించావు2014లో నీ ఆస్తులు ఎంత ఇప్పుడు నీ ఆస్తులు ఎంతమాదాపూర్ లో కమర్షియల్ కాంప్లెక్స్,హైవే రోడ్డులో వందల ఎకరాల భూమి ఎలా వచ్చాయి నీ చిట్ట మొత్తం మా దగ్గర ఉందని అన్నారు.నేను న్యాయవాది వృత్తి వదిలి ప్రజల సేవ చేయడానికి వచ్చినా.. ఇంకా 10 ఏళ్ళు అధికారంలో మా ప్రభుత్వమే ఉంటుంది..దేవరకద్ర ఎమ్మెల్యేగా జిఎంఆర్ ఉంటాడని,మీ తాతల దిగివచ్చినా నన్ను ఓడించలేరన్నారు.మీ అక్రమ సంపాదన మీద ధ్యాస పెట్టి దేవరకద్ర హెడ్ క్వార్టర్స్ ని గాలికి వదిలినవి,దేవరకద్ర పట్టణంను రెండుగా చీలిచిన దుర్మార్గుడు నువ్వు ప్రణాళిక లేకుండా దేవరకద్రలో నిర్మించిన ఫ్లైఓవర్ ప్రజలు ఇప్పటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత 10 ఏళ్లలో నువ్వు చేసిన పనులు కరివేనా ప్రాజెక్టు కాంట్రాక్టులు,కందురు,అడ్డాకుల మండలంలో నల్లమట్టి తరలింపుహరీష్ రావు ఏమైనా నీతిమంతుడా,ఆయనంత పెద్ద అవినీతిపరుడు ఎవరు లేరు..గతంలో రబ్బర్ చెప్పులు వేసుకుని తిరిగి హరీష్ రావుకు వేల కోట్ల ఆస్తులు అమెరికాలో పెట్టుబడి కి డబ్బులు ఇప్పుడు ఎక్కడ నుంచి వచ్చాయి.కాలేశ్వరం ప్రాజెక్టుకు ఆ గతి పట్టడానికి ప్రధాన కారకుడు హరీష్ రావు.కమిషన్ల కోసం మామ కేసీఆర్ని తప్పుదోవ పట్టించి అడ్డగోలుగా దోచుకున్నాడు.గతంలో హరీష్ రావు,నీవు కలిసి కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుండి అదనంగా 50,000 ఎకరాలకు సాగునీరుస్తాందిస్తానని చెప్పి కనీసం 50 ఎకరాలకు కూడా సాగునీరు అందించని చేతకాని దద్దమ్మవి..కాలువలకు సాగు మీరు ఎప్పుడు అందించాలో మాకు తెలుసు ఆ విషయంలో తప్పకుండా అధికారులు సలహా తీసుకుంటాం.హరీష్ రావు ఎవరు కాల్వల నుండి నీరు వదలడానికి? ఇప్పుడు కూడా బజాప్త చెప్తున్నాము.కాల్వల దగ్గరకొస్తే కాళ్ళు ఇరగొడతాము...ఏడుసార్లు గెలిచిన ఎమ్మెల్యేనే ఒకేసారి గెలిచిన ఎమ్మెల్యేనే అని,కనీస విలువలు మరిచి,ఫోన్ ట్యాపింగ్ లు చేసిన దొంగలు మీరని,కెసిఆర్ బిడ్డ కవితనే అంటుంది,ఆ పార్టీలో కోవర్టులు దొంగలు ఉన్నారని.గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాల తడుముకున్నట్లు...ఆసత్య ఆరోపణలు చేస్తున్నా హరీష్ రావును విమర్శిస్తే ఆయనతో పాలమూరు ఎత్తిపోతల పనుల కాంట్రాక్టులలో భాగస్వామి అయిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వణుకుతున్నాడని ఎమ్మెల్యే జిఎంఆర్ ఘాటు విమర్శలు చేశారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి



చౌటుప్పల్ జులై 8 (నగర నిజం) : చౌటుప్పల్ పురపాలక సంఘం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 12 వ వార్డు నందు మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి డోర్ టు డోర్ అవేర్నెస్, హెూమ్ కంపోస్టింగ్, చెత్తను తలగబెట్టవద్దని సూచన చేయడం, ప్లాస్టిక్ వాడకూడదని వార్డు ప్రజలకు వివరించి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్, హనుమాన్ ప్రసాద్, మెప్మా టిఎంసి కవిత , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు, ఆర్ పి, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## దస్తగిరి ఫిర్లకు మొక్కులు సమర్పించిన జంగి కె గ్రామం జెట గొల్ల పిరప్ప కుటుంబం






( నగర నిజం) జులై 8 నగర నిజం, ప్రతినిధి, శ్రీను,సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జంగి కె గ్రామంలో దస్తగిరి ఫిర్లకు మొక్కులు చెల్లించిన జెట గొల్ల పిరప్ప తన గ్రామ శివారులో గల దస్తగిరి ఫిర్లకు మొక్కును చెల్లించి తన గ్రామ ప్రజలకు పెద్దలకు అన్నదానం నిర్వహించి ఫిర్లకు దట్టీలు పూలమాలలు సమర్పించి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించినాడు అలాగే తన గ్రామ మరియు మండల ప్రజలు పంటలు బాగా పండాలని పిల్లాపాపలతో సుఖశాంతులతో చల్లగా ఉండేలా చూడాలని గత సంవత్సరం మొక్కుకోవటం జరిగింది అయొక్క మొక్కును ఫిర్లకు మొక్కిన మొక్కును చెల్లించి తన ఉడత భక్తిని చాటుకున్నాడు ఈయొక్క కార్యక్రమం కు హాజరైన పెద్దలు పిరప్ప గారికి ఆదేవుడు చల్లగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చూడాలని కోరుకోవటం జరిగింది.

## బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానించిన ఉబ్బు బిక్షపతి



చౌటుప్పల్ జులై 8 (నగర నిజం) :తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఎం రామచంద్ర రావు ను చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉబ్బు బిక్షపతి రామ చంద్ర రావు ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి క్రమశిక్షణ కమిటీ మెంబర్ బోసుపల్లి ప్రతాప్, బీజేపీ సీనియర్ నాయకులు మిరియం బాబు రావు,మహిళా నాయకురాలు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ వడదెబ్బ తగిలితే.. కేటీఆర్‌కి సిస్టర్.. బ్రదరిన్ల స్ట్రోక్ తగిలింది..

- అందుకే పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడుఅమెరికా లో చదువుకుని వచ్చిన నీకు..ఎంఎల్‌ఏ లు చర్చలు ఎక్కడ చేయాలో తెలియదా!
- రోడ్డు మీద చర్చ చేయాలా అన్జ్ఞానం కూడా లేదా..?
- కేటీఆర్...నువ్వు రేవంత్ ను గోకుడు ఎందుకు.. తన్నించుకోవడం ఎందుకు..?
- సీఎం రేవంత్ నిధుల కోసం ఢిల్లీ వెళ్తే.. కేసీఆర్ కుటుంబం లిక్కర్ దందా కోసం ఢిల్లీ వెళ్లింది
- మా సీఎం రేవంత్ కేంద్రం చుట్టు నిధుల కోసం తిరుగుతున్నారు..
- కేటీఆర్ విదేశాల చుట్టూ తిరుగుతున్నారు
- కేటీఆర్ కి విదేశాల్లో పని ఏంది..?
- మా అనుభవం ముందు..నీ అనుభవం ఎంత..?
- కేటీఆర్..హరీష్ లు సవాల్ విసిరితే చర్చకు నేను ఏ క్లబ్ కి అయినా వస్తా
- కేటీఆర్ పై నిప్పులు చెరిగినా జగ్గారెడ్డి




హైదరాబాద్ జూలై 8 (నగరనిజం): అందరికీ వడదెబ్బ తగిలితే.. కేటీఆర్ కి సిస్టర్.. బ్రదరిన్ల స్ట్రోక్ తగిలింది..అందుకే పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడుఅమెరికా లో చదువుకుని వచ్చిన నీకు..ఎంఎల్‌ఏ లు చర్చలు అసెంబ్లీ లో చేయాలా..అన్న ఇంకిత జ్యానం లేకుండ మాట్లాడుతున్నాడని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కేటీఆర్ పై నిప్పులు చెరిగారు మంగళ వరం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ డ్డు మీద చర్చ చేయాలా అన్జ్ఞానం కూడా లేదా..?కేటీఆర్...నువ్వు రేవంత్ ను గోకుడు ఎందుకు.. తన్నించుకోవడం ఎందుకు..?సీఎం రేవంత్ నిధుల కోసం ఢిల్లీ వెళ్తే.. కేసీఆర్ కుటుంబం లిక్కర్ దందా కోసం ఢిల్లీ వెళ్లింది మా సీఎం రేవంత్ కేంద్రం చుట్టు నిధుల కోసం తిరుగుతున్నారు.. కేటీఆర్ విదేశాల చుట్టూ తిరుగుతున్నారుకేటీఆర్ కి విదేశాల్లో పని ఏంది..?మా అనుభవం ముందు..నీ అనుభవం ఎంత..?సన్నాసులు అని బూతులు స్టార్ట్ చేసింది మీ అయ్య మీ అయ్యను కంట్రోల్ చేసేందుకు సీఎం రేవంత్ బూతులు తిట్టాల్సి వస్తుందికేటీఆర్.. మీ ఫ్యామిలీ నే ఒక 420.. మమ్మల్ని 420 అంటారా..?ఈ సారి సీఎం రేవంత్ తో చర్చ అంటే నేను వస్తానని సవాల్ విసిరారు.నువ్వు ..నేను సెకండ్ బెంచ్ లీడర్లమేరేవంత్ రెడ్డి నుండి సీఎం అయ్యాడు నేను కౌన్సిలర్ నుండి మూడు సారు.వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యా... మా ఇద్దరికీ రాజకీయ అనుభవం ఉంటదినువ్వు డైరెక్ట్ గా అమెరికా నుండి వచ్చి మీ నాయన పేరుమీద %ఎశ్రీఖ% అయ్యావు..నీకేం అనుభవం ఉంటదిమా అనుభవం ముందు..నీ అనుభవం ఎంత..? కేటీఆర్..హరీష్ లు సవాల్ విసిరితే చర్చకు నేను ఏ క్లబ్ కి అయినా వస్తా కేసీఆర్ చర్చకు సవాల్ విసిరితే... రేవంత్ రెడ్డి వస్తారు.. అవసరం ఐతే నేను ఒప్పిస్త. కేటీఆర్ కి ఈ మధ్య తెలంగాణ లో ఉండటం లేదు నెలకోసారి విదేశాల్లో ఉంటున్నాడు .నెలలో పది రోజులు ఇక్కడ... 20 రోజుకు విదేశాల్లో ఉంటాడు కాబట్టి సిఎం రేవంత్ షెడ్యూల్ తెలియదు . విదేశాల్లో తిరిగే కేటీఆర్ కి.. సిఎం రేవంత్ ఏం చేస్తున్నది ఎందుకు తెలుస్తుంది. . పదేళ్లు మంత్రిగా నువ్వు... సీఎం గా మీ నాయన చేశాడు .ఢిల్లీకి ఎందుకు పోతారో అనే ఇంగిత్జ్ఞనం లేదా..? కేటీఆర్ఎరువులు.. నిధుల కోసం..నీళ్ల పంచాయతీ కోసం ఢిల్లి పోయాడు రేవంత్కేసీఆర్ కుటుంబం ఢిల్లీకి లిక్కర్ దందా కోసం పోయారుహరీష్ కేటీఆర్ లు... ఆఫీస్ ల కోసం డిల్లీ వెళ్ళారుమా రేవంత్ కేంద్రం చుట్టు తిరుగుతున్నారు మీ తిరుగ చుట్టూ తిరుగుతున్నాడా..?కేటీఆర్ కి సిస్టర్ స్ట్రోక్ తగిలిందికాంగ్రెస్ కి పుట్టినిల్లు డిల్లీ.. మీ లాగా మాది గల్లి పార్టీ కాదు కదా?కేటీఆర్..నీ స్ట్రోక్ ల లొల్లి మాకెందుకు రుద్దుతున్నావుకేటీఆర్.. కేసీఆర్ కోటా లో డైరెక్ట్ అయిపోయాడురాజకీయ ఒడిదుడుకులు నీకేం తెలుసు..?సన్నాసులు అనే మాటలు స్టార్ట్ చేసింది మీ అయ్యా నేమీరు తిట్టిన మాటలను కాస్త పాలిష్ చేసి తిడుతున్నారుమేము సత్రం నడపడం లేదు.. మీరు తిడితే మేము తిడతంరేవంత్ నీ గోకుడు ఎందుకు తన్నించుకోవడం ఎందుకు..?తిట్ల పురాణం మీదే.. మీరు ఒకటి అంటే మీరు పది తిడుతున్నాంఅమెరికాలో చదివి.. పదేళ్లు మంత్రి అయినవి... చర్చ అసెంబ్లీ లో చేయాలా..?కల్లు కాంపౌండ్ లోకి రా అంటే ఎట్లా ..?%ఎతీం% సోషల్ మీడియా తప్పు చేస్తుంది అని కేటీఆర్ ఒప్పుకున్నాడువెయ్యి కోట్లు... పక్క రాష్ట్రాల ఎన్నికల్లో పంపింది కేసీఆర్ కుటుంబందాని గురించి మాట్లాడే హక్కు కేటీఆర్ కి లేదుకేటీఆర్...అబద్దాల కోరుఅందరికీ వడదెబ్బ తగిలితే.. ఫ్యామిలీ దెబ్బలు తగులుతున్నాయికేటీఆర్ కి అవగాహన లేక ఇబ్బంది పడుతున్నారుకేటీఆర్ విదేశాల్లో చల్లదనం కోసం పోతున్నారు నెలలో 20 రోజుల్లో విదేశాల్లో కేటీఆర్ కి ఏం పని చెప్పుకేటీఆర్.. మీరు ఒక్క బూతు మాట్లాడితే.. సీఎం రేవంత్ పది తిడతాడు నువ్వు బూతులు మాట్లాడటం బంద్ చెయ్.. రేవంత్ కూడా బంద్ చేస్తారన్నారు. ఈ విషయంలో మా లైన్ క్లియర్ పదేళ్లు కేటీఆర్..ఏం పీకిండు.. 18 నెలలు పవర్ లేకుండా పోయే సరికి.. నీళ్లలో చేప ఒడ్డున పడ్డట్టు గిల గిల కొట్టుకుంటున్నాడని విమర్శహించారు.,ఇందిరమ్మ పాలన పై వేలు పెట్టే హక్కు హరీష్ కి లేదు మీరు పదేళ్లలో కొందరు %ఎఅ..ఎంజూ..ఒజూ% లను అడ్డం పెట్టుకుని మమ్మల్ని వేధించారు .నాపై కూడా నిఘా పెట్టారుజగ్గారెడ్డి ఎక్కడ దొరుకుతడా..? అని చూశారు మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నాపై నిఘా ఇంచార్జిపోలీసుల నిఘా లో తేలింది అప్పులే తప్పా..ఆస్తులు లేవు అని తేల్చారు . భూముల పంచాయతీ ఉందా అని అప్పటి కలెక్టర్ రోనాల్డ్ రాస్ ను విచారణ చేయించారుఎక్కడ దొరక్కా... పాస్ పోర్ట్ కేసు పెట్టారు రేవంత్..నాక్కూడా ఆరు నెలల క్రితమే నిన్ను అరెస్ట్ చేస్తారు జగ్గన్న అని చెప్పారు పాస్ పోర్ట్ కేసులో కేసీఆర్ కుటుంబమే మూలం.నేను రివెంజ్ తీర్చుకోవాలి అనుకుంటే..హరీష్ హైదరాబాద్ లో తిరగడుపాస్ పోర్టు కేసు తిరగ తోడు అని సీఎం రేవంత్ వెంట పడేటాన్ని కాదా..? కేటీఆర్.. మళ్ళీ వస్తా అంటే నేను వస్తా..?కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్.. నేను వర్కింగ్ ప్రెసిడెంట్కేటీఆర్ సెకండ్ బెంచ్ స్టూడెంట్కేసీఆర్..రేవంత్ ఫస్ట్ బెంచ్ స్టూడెంట్ లు..కేసీఆర్ సవాల్ విసిరి చర్చకు రా...అంటే రేవంత్ నీ నేను ఒప్పిస్త కేటీఆర్..హరీష్ లు ఏ క్లబ్ కి రమ్మన్నా.. నేను వస్తా నువ్వు సెకండ్ బెంచ్ .. నేను సెకండ్ బెంచ్ స్టూడెంట్స్.. మనం మనం చూసుకుందాం కేసీఆర్ సవాల్ విసిరితే..రేవంత్ వస్తారు.. నేను ఒప్పిస్త ఒక 420..మమ్మల్ని 420 అంటున్నాడు నువ్వు కంట్రోల్ లో ఉండు.. మా వాళ్ళు కంట్రోల్ లో ఉంటారని జగ్గా రెడ్డి హెచ్చరించారు.

# జాతీయ చేనేత పురస్కారాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు ఎంపిక



హైదరాబాద్-నాంపల్లి, జూలై 8 (నగరనిజం ) : కేంద్ర చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ ప్రకటించిన జాతీయ చేనేత పురస్కారం -2024 కి తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత కార్మికులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా 19 మంది చేనేత కార్మికులు ఎంపిక కాగా, అందులో తెలంగాణ నుంచి ఇద్దరికి పురస్కారాలు దక్కడం గర్వకారణమని మంత్రి అన్నారు.యాదాద్రి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం, పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మదకు చేనేత వస్త్రాల మార్కెటింగ్ విభాగంలో 8 కోట్ల టర్నోవర్ చేసినందుకు.. సహజ సిద్ద రంగులను ఉపయోగించి జీఐ ట్యాగ్ పొందిన తేలియా రుమాల్ డిజైన్‌తో పట్టుచీరను నేసిన గూడ పవన్‌కు జాతీయ చేనేత అవార్డుకు ఎంపికై చేనేత రంగంలో ఆదర్శంగా నిలిచారని మంత్రి తెలిపారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని.. అందులోభాగంగానే ఇటీవల చేనేత కార్మికుల కోసం రుణమాఫీ ప్రకటించి, 33 కోట్లు మంజూరు చేశామన్నారు. తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరగడం కోసం ప్రత్యేక లేబుల్‌ను ఏర్పాటు చేశామన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ నేతన్నకు భరోసా పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# దేవరకద్రలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ జయంతి వేడుకలు




జులై 7,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని పాత బస్టాండ్ దగ్గర దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చారని అన్నారు.అదేవిధంగా నిరుపేద పిల్లలు చదువుకోవడానికి ఫీజు రియర్స్ మెంట్, రైతులకు ఏకకాలంలో పంట రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన మహానేత వైయస్సార్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి,టౌన్ అధ్యక్షుడు పారుక్ అలీ,వీరప్పయ్య దేవాలయం చైర్మన్ నర్సింహారెడ్డి,గోవర్ధన్ రెడ్డి,రాంపండు,కోన రాజశేఖర్,మాజీ ఎంపీటీసీ వర్మ,అమరేశ్వర్ రెడ్డి,గౌని రాము, చంద్రమౌలి మరియు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆత్మీయ భరోసా





ఖమ్మం: జులై 8, ( నగర నిజం బ్యూరో): ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం,ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా ను పార్టీలకు అతీతంగా అందజేస్తుండడంతో చనిపోయిన వారి కుటుంబాలకు భరోసా గా ఉండడమే గాక అండగాఉంటున్నాయి.ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలువురు జూన్ నెల 15 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు మృతిచెందిన 9 మంది కుటుంబాలకు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు చేతుల మీదుగా పది వేల రూపాయలు చొప్పున 9 మంది కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించి ఎల్ల వేళలు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యాసురేషనాయక్,తమ్మినేని.నవీన్,అంబటి.సుబ్బారావు,వెంకట నారాయణ,జిల్లా కమ్యూనికేషన్స్ డైరెక్టర్ రంజిత్ నాయక్,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు అశోక్ నాయక్,పాండు,భాస్కర్,వెంపటి.రవి సంగయ్య కిషోర్ హరినాథ్,దివ్య,హస్సేన్ నాగయ్య,శ్రీను,సంఘాని,రాధ కృష్ణ,రమణ సత్యనారాయణ కళ్లెం.శేష్ రెడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు



ఖమ్మం: జూలై 8, ( నగర నిజం బ్యూరో ):ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద తండా నందు మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూల మాల వేసి,కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, తమ్మినేని. నవీన్,అంబటి.సుబ్బారావు,కందుకూరు.వెంకట నారాయణ,జిల్లా కమ్యూనికేషన్స్ డైరెక్టర్ రంజిత్ నాయక్,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్. కిషోర్, హరినాథ్,అశోక్ నాయక్,భాస్కర్,వెంపటి.రవి,హుస్సేన్,సంగయ్య,దివ్య, హస్సేన్, నాగయ్య, శ్రీను, సంఘాని, రాధ కృష్ణ, రమణ, సత్యనారాయణ, కళ్లెం శేష్ రెడ్డి,వినోద్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రం లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు







ఖమ్మం: జులై 8, ( నగర నిజం ప్రతినిధి ) నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, పీజు రీయింబర్స్ మెంట్,రైతులకు రుణమాఫీ లాంటి కార్యక్రమాలు అమలు చేసినగొప్ప నాయకుడన్నారు. ఆయన మరణించిన తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు తెలిపారు.రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తున్న ఆయన అడుగు జాడల్లో ముందుకు నడవాలని వారు తెలిపారు. ఈసందర్భంగా వారు పేదలకు అన్నదానం చేశారు.ఈకార్యక్రమంలోనేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య,పాలేరు నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, నెల్లూరి భద్రయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ,ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు,మాజీ సర్పంచి మామిడి వెంకన్న,వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్,దోసపాటి శేఖర్,కుక్కల హనుమంతరావు, రేగురి హనుమంతరావు,లక్కం ఏడుకొండలు,మైస శంకర్,లక్కం ఏడుకొండలు,నేలకొండపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయినవెంకటేశ్వర్లు,నేలకొండపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగురి వాసవి,గల్లా జగన్మోహన్ రావు,మార్కెట్ డైరెక్టర్ సూర్య పెల్లి రవి,నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవెల్లి నాగరాజు,నేలకొండపల్లి ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేరావత్ రాధాకృష్ణ,నేలకొండపల్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనావత్ సంతోష్,నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారుతి కోటి,మాజీ ఎంపీటీసీ చిలకల సీతారామమ్మ,నాగిరెడ్డి, కుక్కల ఆదం,మోర మల్లయ్య, కోడి రెక్కల వినోదు,రాయపూడి నారాయణరావు,సుభాన్, బోయినపల్లి శీను,సోడిపొంగు వెంకన్న,కొండబాల రాంబాబు,తోట వాసు,మదర్ సాహెబ్, సోమన బోయిన సాయి నవీన్,గోరింట్ల చంటి,ఆత్మ కమిటీ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ చిట్టింశెట్టి వెంకటేష్ ,కైలాసపు వెంకటేశ్వర్లు కడియాల నరేష్,పొన్నగని రాంభాస్కర్ కైలాసపు గోపి రాచకొండ అయ్యప్ప,షేక్.సోందు సీతారాం సింగ్,రాయపూడి రోహిత్ కర్ణాకర్ లాల్ సాబ్ మన్నె నరేష్ చింతల లక్ష్మీనారాయణ,సతీష్ బాలెబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు..

# భద్రాచలం దేవస్థానం ఈవోపై జరిగిన దాడిని ఖండించిన జేఏసీ



- యాదగిరిగుట్టలో గుట్ట దేవస్థానం ఉద్యోగస్తుల నిరసన ప్రదర్శన
- దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జేఏసీ చైర్మన్ రమేష్ బాబు డిమాండ్

యాదగిరిగుట్ట,జూలై 8 / నగరనిజం: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం ఈవో రమాదేవి, అర్చకులు, సిబ్బందిపై భూ ఆక్రమణదారులు చేసిన దాడిని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఉద్యోగస్తుల సంఘం తీవ్రంగా ఖండించింది .కొండ దిగువన శ్రీ స్వామివారి పాదాల చెంత నల్లబ్యాడ్జీలు ధరించి వారు నిరసన ప్రదర్శన చేశారు. భద్రాచలం రామాలయానికి చెందిన భూములు ఆంధ్రప్రదేశ్లోని పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్నాయి. అయితే ఆ భూములను కొందరు ఆక్రమణదారులు స్వాహా చేసేందుకు ప్రయత్నిస్తుండగా అడ్డుకోవడం జరుగుతూ వస్తోందనీ, తాజాగా జరిగిన దాడిలో ఈవో తో పాటు దేవస్థానం సంబంధించిన పలువురు ఉద్యోగస్తులు కూడా గాయపడ్డారు. వారందరినీ ఆసుపత్రికి తరలించి చికిత్స జరుపుతూ ఉన్నట్లు సమాచారం అందిందని తెలంగాణ రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగుల జేఏసీ చైర్మన్ రమేష్ బాబు తెలిపారు.కాగా దేవస్థానం భూములు పరిరక్షిస్తే దాడులు చేస్తారా అంటూ ఆయన ప్రశ్నించారు. దాడిని ఖండించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే అన్ని దేవాలయాల ఉద్యోగస్తుల నుంచి తీవ్ర నిరసనలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ తో పాటు, రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం ఈవో పై జరిగిన దాడిని సీరియస్ గా పరిగణించి ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ విషయమై తమ జేఏసీ తదుపరి సమావేశంలో చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామన్నారు. యాదగిరిగుట్టలో జరిగిన నిరసన ప్రదర్శనలో ఏఈవోలు గజవెల్లి రఘు, నవీన్ ,పర్యవేక్షకులు ముద్దసాని నరేష్, అన్నపూర్ణ , దయానంద్, డి .సత్తయ్య , రత్న దీప, పర్యవేక్షకులు ,అర్చకులు, సిబ్బంది ,ఇతర మినిస్ట్రీ రియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లుతాగించింది....
# రెప్పపాటులో కిడ్నాప్ చేసింది

- శంషాబాద్ లో చిన్నారి కిడ్నాప్ కలకలం
- చిన్నారికి కల్లు తాగించి అపహరించిన గుర్తుతెలియని మహిళ
- సీసీ కెమెరాలు రికార్డ్ అయిన దృశ్యాలు
- పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసిన బాలిక తల్లి
- సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఆర్జీఐఏ పోలీసులు












రాజేంద్రనగర్, జూలై 8(నగరనిజం ప్రతినిధి): ఆరేళ్ల చిన్నారికి కల్లు తాగించి కిడ్నాప్ చేసిన లేడీ కిలాడి ఉదంతం శంషాబాద్ లో కలకలం రేపింది. శంషాబాద్ రైల్వే స్టేషన్ వద్ద కల్లు కాంపౌండ్ లో చిన్నారి తల్లిని ఏమార్చి కల్లు తాగించిన ఆ లేడీ కిలాడి... రెప్పపాటులో చిన్నారిని తీసుకొని పారిపోయింది. తాగిన మైకం దిగడంతో కూతురు కోసం వెతికిన తల్లి ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు... సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితురాలి కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం చిన్నారి కిడ్నాప్ కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్నగర్ జిల్లా మిడ్జిల్ మండల పరిధిలోని కంచన్పల్లి గ్రామానికి చెందిన క్యాత్రిమోని లక్ష్మమ్మ అనే మహిళ కుటుంబ సమేతంగా బతుకుదెరువు కోసం శంషాబాద్ ప్రాంతానికి వలస వచ్చింది. ఈ నేపథ్యంలో జూలై 1వ తేదీన తన ఇద్దరు కూతుళ్లు కీర్తన(6), అర్చన (3) ను వెంటబెట్టుకొని శంషాబాద్ రైల్వే స్టేషన్ వెనుకాల గల కల్లు కాంపౌండ్ కు వెళ్ళింది. అయితే అదే సమయంలో కల్లు కాంపౌండ్ లో వేచి వున్న ఓ గుర్తు తెలియని మహిళ వీరితో మాటలు కలిపి ముగ్గులోకి దింపింది. చిన్నారుల తల్లి ఏమరపాటులో ఉన్న విషయాన్ని గమనించిన నిందితురాలు.... కీర్తనకు కల్లు తాగించింది. ఆ తర్వాత క్షణాల వ్యవధిలో చిన్నారిని తీసుకొని అక్కడి నుండి జారుకుంది. ఈ తతంగం అంతా సీసీ కెమెరాలో రికార్డు అయింది. అయితే కల్లు తాగిన మైకంలో ఉన్న చిన్నారుల తల్లి ఆ తర్వాత తేరుకొని కూతురు జాడ కోసం గాలించింది. చిన్నారి జాడ లభించకపోవడంతో తమ బంధువుల ఇళ్లల్లో వెతికింది. కూతురు జాడ కోసం ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో తల్లి లక్ష్మమ్మ మంగళవారం నాడు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ ఘటన శంషాబాద్ లో కలకలం రేపింది. తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు.... సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఆగంతకురాలు చిన్నారి కీర్తనకు కల్లు తాగించి వెంట తీసుకెళ్తున్న దృశ్యాలు సీన్ టు సీన్ స్థానిక సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. దీంతో పోలీసులు నిందితురాలి ఫోటోలను మీడియాకు విడుదల చేశారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితురాలి కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు సీఐ బాలరాజు వెల్లడించారు. త్వరలోనే నిందితురాలి ఆట కట్టిస్తామని చెప్పారు.

# ?సుల్తాన్‌పల్లిలో వివాదాస్పద భూములను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

- సర్వే నంబర్లు 129,142 లోని గూగుల్లో ప్రభుత్వ సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు




రాజేంద్రనగర్, జూలై 8(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని సుల్తాన్ పల్లి వద్ద వివాదాస్పద ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సర్వే నంబర్లు 129,142 లోని సుమారు 25 ఎకరాల భూములను స్వాధీనం చేసుకొని అందులో ప్రభుత్వ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. శంషాబాద్ మండలం లోని సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీ సర్వే నంబర్లు 129,142 లోని సుమారు 25 ఎకరాల భూముల కు సంబంధించి రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రభుత్వానికి మధ్యన వివాదం నెలకొన్న విషయం తెలిసిందే.సర్వే నంబర్లు 129,142 లోని 25 ఎకరాల భూములు ప్రభుత్వానికి చెందిన అంటూ గ్రామానికి చెందిన కొందరు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సుల్తాన్ పల్లి వద్ద వివాదాస్పద భూములు ప్రభుత్వానికి చెందిన అంటూ సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన రెవెన్యూ సిబ్బంది సుల్తాన్ పల్లి వద్ద వివాదాస్పద ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అట్టి భూముల్లో ప్రభుత్వ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు.

# మొహరం పండుగ సందర్భంగా మొక్కులు సమర్పించిన మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్





షాద్నగర్ ప్రతినిధి జూలై 8 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో మొక్కులు చెల్లించిన కొత్తూరు మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు పంటలు బాగా పండాలని పిల్లాపాపలతో సుఖశాంతులతో చల్లగా ఉండేలా చూడాలని గత సంవత్సరం మొక్కుకోవటం జరిగింది అయొక్క మొక్కును ఫిర్లకు మొక్కిన మొక్కును చెల్లించి తన ఉడత భక్తిని చాటుకున్నాడు ఈయొక్క కార్యక్రమం కు హాజరైన పెద్దలు పిరప్ప గారికి ఆదేవుడు చల్లగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చూడాలని కోరుకోవటం జరిగింది ఈ కార్యక్రమంలో ఎండి నవాబ్, ఎండి లతీఫ్, ఎంపీ అస్సన్, లక్ష్మణ్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కట్నం వేధింపుల హత్యా కేసులో నిందితుడికి జీవిత ఖైదు

- జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 8 నగర నిజం: అదనపు వరకట్న వేధింపుల కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి. వికారాబాద్ జిల్లా, ధారూర్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 16/2012, సెక్షన్లు 498 (ఎ), 302 కింద నమోదైన కేసులో నిందితుడు పిచ్చకుంట్ల చంద్రయ్యకు వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నాడు జీవిత ఖైదుతో పాటు రూ. 7,000/- (జరిమానా చెల్లించని పక్షంలో, అదనంగా 6 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని) జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి వెల్లడించారు.అట్టి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.అవుసుపల్లి గ్రామస్తురాలైన పిచ్చకుంట్ల నాగమణి చెల్లెలు అయిన కవితకు అవుసుపల్లికి చెందిన పిచ్చకుంట్ల చంద్రయ్యతో 2008 సంవత్సరం లో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో కవిత తల్లిదండ్రులు రూ. 1,00,000/- నగదు, 3 తులాల బంగారం, ఇతర వస్తువులను కట్నంగా ఇచ్చారు. వివాహం జరిగిన మొదటి రెండు సంవత్సరాలు కవిత కాపురం సజావుగా సాగింది.అయితే, ఆ తర్వాత కవిత భర్త పిచ్చకుంట్ల చంద్రయ్య తాగుడుకు బానిసై కవితను మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. అంతేకాకుండా, కవిత తల్లిదండ్రుల వద్ద నుండి అదనంగా రూ. 50,000/- కట్నం తీసుకురావాలని వేధించేవాడు.తేదీ 03-03-2012న రాత్రి 7:30 గంటలకు కవిత భర్త కంపెనీలో కూలి పని ముగించుకొని ఇంటికి వచ్చి, “రూ. 50,000/- అదనపు కట్నం ఎందుకు మీ తల్లిదండ్రుల వద్ద నుండి తేలేదని” కవితను తిడుతూ కర్రతో కొట్టాడు. ఈ వేధింపులను భరించలేక కవిత ఇంట్లో ఉన్న కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. మంటల బాధను భరించలేక ఇంట్లో నుండి బయటికి పరుగులు తీయగా, పక్కనే ఉన్న పి. అంజలమ్మ, లక్ష్మయ్యలు మంటలను ఆర్పినట్లు ఫిర్యాదు రావడంతో అప్పటి ఎస్ఐ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.అనంతరం మృతురాలు కవిత కాలిన గాయాలతో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. ఇట్టి కేసులో దర్యాప్తు అధికారులు తమ దర్యాప్తు అనంతరం నిందితుడు పైన 498 (ఎ), 302 సెక్షన్ ల ప్రకారం కేసును మార్చడం జరిగింది. రెండవ దర్యాప్తు అధికారిని అప్పటి వికారాబాద్ డిఎస్పి కె. చౌడేశ్వరి దర్యాప్తు పూర్తి చేసి జిల్లా జడ్జ నందు చార్జ్ షీట్ సమర్పించగా జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి వాదోపవాదనలు విన్న తర్వాత నిందితునికి మంగళవారం నాడు శిక్ష విధించడం జరిగింది.ఈ కేసులో నిందితుడి (పిచ్చకుంట్ల చంద్రయ్య) కి శిక్ష పడే విధంగా కృషి చేసిన మొదటి దర్యాప్తు అధికారి (అప్పటి ఎస్ఐ) ఎం. రమేష్,రెండవ దర్యాప్తు అధికారి కె. చౌడేశ్వరి, అప్పటి వికారాబాద్,డిఎస్పి,(ప్రస్తుతం: ఎస్.పి., కర్నూల్ విజిలెన్స్ డిపార్ట్మెంట్, ఆంధ్రప్రదేశ్), ప్రస్తుత పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పి.పి.): పి. సుధాకర్ రెడ్డి, ప్రస్తుత సి.ఐ.పి., ధారూర్ సర్కిల్ బ్రీఫింగ్ ఆఫీసర్: సి.హెచ్. రఘురామ్, ప్రస్తుత ధారూర్ ఎస్ఐ బి. అనిత, సి.డి.ఓ.( , కోర్ట్ కానిస్టేబుల్) జె. శంకర్, లైసన్ ఆఫీసర్: బి. వీరన్న (ఎస్.ఐ.) అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ కేసులో బాధితురాలికి న్యాయం జరిగిందని, మహిళలపై జరిగే హింస పట్ల చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐ.పి.ఎస్. గారు స్పష్టం చేశారు.

# సవాలు చేసి ఎమ్మెల్యేగా గెలిచిన వీరుడు జియంఆర్‌ను విమర్శిస్తే సహించేది లేదు

- కేవలం 18 నెలల్లోనే 500 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు
- 10 ఏండ్లు ఎమ్మెల్యేగా ఉన్న ఆల అభివృద్ధి పనులు చేయకుండా అక్రమంగా సంపాదించారు
- మీడియా సమావేశంలో ఘాటు వ్యాఖ్యలు చేసిన కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి



జూలై ,8( నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మిస్టర్ ఆల వెంకటేశ్వర్ రెడ్డి గప్లత్ లో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచింది నువ్వు,ప్రతిపక్షంలో ఉన్న నాడే నిన్ను నీ బాస్ హరీష్ రావును సవాల్ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన దమ్మున్న నాయకుడు జిఎంఆర్,లక్ష ఓట్లతో గెలుస్తామన్న మీ అహంకారాన్ని సవాలు చేసి గెలిచిన వీరుడు మా జిఎంఆర్ అని అన్నారు.పదేళ్లు ఎమ్మెల్యే గా ఉన్న ఆల చెక్ డాండ్యామ్ ల పేరుతో కమిషన్లు తీసుకున్నారని,అధికారం అడ్డం పెట్టుకొని వేల కోట్లు సంపాదించుకుని మీ అక్రమ సంపాదనను కాపాడుకునేందుకు దేవరకద్ర నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్నీ తాకట్టు పెడుతూ వయస్సు లో కేటీఆర్ కంటే పెద్దవాడైన కేటీఆర్ కాళ్లు మొక్కిన నీకు... మిమ్మల్ని సవాల్ చేసి గెలిచిన ప్రజానాయకుడు మా జిఎంఆర్ ను విమర్శించే అర్హత నీకు లేదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు.ఆల వెంకటేశ్వర్ రెడ్డి-హరీష్ రావులు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కాంట్రాక్టు వర్క్ లలో వ్యాపార భాగస్వాములు అని అన్నారు.35 కోట్లకు దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి,5కోట్లతో కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి,దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్,కోర్టు,దేవరకద్ర మున్సిపాలిటీ మరియు చిన్నచింతకుంట మండల కేంద్రంలో ఇంటర్ కాలేజ్,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో రోడ్లు వేయడం జరిగింది.దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు 3,500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు,కురుమూర్తి దేవాలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,ముచ్చింతల వెంకటేశ్వర రెడ్డి,తిరుపతిరెడ్డి,కౌకుంట్ల యువజన అధ్యక్షులు నరేష్,ఓబిసి అధ్యక్షులు ఆంజనేయులు ,వై.శ్రీనివాసరెడ్డి, మహేష్,కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ జయంతి వేడుకలు



నగరనిజం తాండూర్ ప్రతినిధి జులై 8::::వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం ఇందిరమ్మ కాలనీ దగ్గర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హబీబ్లాలా ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని, 108 పథకాన్ని తీసుకువచ్చారని అన్నారు. అదే విధంగా నిరుపేద పిల్లలు చదువుకోవడానికి ఫీజు రియర్స్ మెంట్, రైతులకు ఏకకాలంలో పంట రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన మహానేత వైయస్సార్ అని అన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమములు మరియు పాదయాత్ర, ఆయన యొక్క యొక్క గొప్పతనాన్ని గుర్తు చేసుకొని ప్రసంగించారు.ఈ సందర్భంగా రాబోయె స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలలో మన అభ్యర్థులు గెలిచే విదంగా నిబద్ధతతో పనిచెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్స్ ప్రభాకర్ గౌడ్, వెంకన్న గౌడ్, నీరజ బాల్రెడ్డి, అన్వర్ ఖాన్, సీనియర్ నాయకులు ఇనాయత్ అలీ, గులి పరమేశ్వర్, వెంకటేష్, నీరటి రామలింగం, సయ్యద్ ఖాజి, నవాజ్, రాజు, భాస్కర్, సుభాస్, కిష్టయ్య, ఓవైసీ,అనాజ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం



# రాష్ట్రం మేదరి అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న కోన రాజశేఖర్

- అంతరించిపోతున్న కుల వృత్తులకు అండగా ప్రభుత్వం ఉండాలి
- ప్లాస్టిక్ వస్తువులు వచ్చి జీవన ఉపాధిని కోల్పోతున్న మెదరులు
- విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో మేదర్లు రాణించాలి-ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య



జులై 8,(నగరనిజం ప్రతినిధి) రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు జర్రిగల శ్రీనివాస్ అధ్యక్షతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ , కోశాధికారి పాత కోటి ఉమా శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి రమాకాంత్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమము వరంగల్ జిల్లాలోని హంటర్ రోడ్ శ్రీ కన్వెన్షన్ హాల్లో జరిగింది.ఈ సమావేశానికి శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య ముఖ్యఅతిథిగా హాజరై మెదరి కులస్తులనుద్దేశించి ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ మేదరి కులస్తులకు అండగా ఉంటుందని డిపోలలో ఆగిపోయిన వెదురు కర్రను అందించేందుకు సీఎంతో మాట్లాడతానన్నారు.రాష్ట్ర కమిటీ ని సీఎం దగ్గర సమావేశపరుచుటకు సమయం తీసుకుంటానని తప్పకుండా సీఎం గారి దగ్గరికి తీసుకెళ్తానని మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్ర అధ్యక్షుల వారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేదర్లను చైతన్య పరచడానికి ప్రతి జిల్లాలో నెలకు ఒకసారి మీటింగ్ ఏర్పాటు చేసి సమావేశాలు జరిపి ప్రతిభ గల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించాలని మరియు ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులకు సంఘం అండగా ఉండాలని రాజకీయంగా అడుగులు వేసే ప్రతి నాయకుడికి సంఘం అండగా ఉండాలని ప్రతి మేధరన్నను చైతన్యం పరచడానికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జరగాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్,కోశాధికారి ఉమా శ్రీనివాస్,మరియు ప్రచార కార్యదర్శి రామకాంత్ మేదర్లను చైతన్య పరచడానికి అనుబంధ సంఘాలను ఏర్పాటు చేయాలని తీర్మానించి రాష్ట్ర ఉద్యోగ విభాగం,మహిళా విభాగం,యువజన విభాగం,క్రీడా విభాగం,మీడియా విభాగం,కళా సాంస్కృతిక విభాగం,వెదురు పారిశ్రామిక విభాగం,రాజకీయ చైతన్య వేదిక విభాగం,ఇలా రాష్ట్ర అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారోత్సవం చేయించి ప్రతి మేదర నన్ను చైతన్య పరచాలని తీర్మానం చేయడమైనది.రాష్ట్ర అధ్యక్షులు జొర్రిగల శ్రీనివాస్ మాట్లాడుతూ నాడు నేటి శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య సారథ్యంలో ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలను పరిష్కరించి వెదురును మాకు అందుబాటులోకి తీసుకురావడానికి సహకరించారు.మరియు మేదరి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో తమరి పాత్ర కీలకమని కొనియాడారు.మిమ్మలను ఎప్పుడు కూడా మా కులం గుర్తుపెట్టుకుంటుందని అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్ మాట్లాడుతూ నాడు మన పెద్దలు కుల వృత్తులపై ఆధారపడి జీవించి మనలో పోషించారు కానీ నేటి పరిస్థితిలలో ప్లాస్టిక్ వచ్చి మన జీవనోపాధి పూర్తిగా కనుమరుగుతున్నది.మానవుడు అమ్మ కడుపులో నుండి భూమిపై పడ్డ పసిబిడ్డను మేదర్లు అల్లిన చాటలో వేస్తారు.పెళ్లిళ్లలో పందిళ్లు వేసేది మేదరరులే,చనిపోయిన తరువాత శవాన్ని మోసే పాడేకట్టేలు ఇచ్చేది మేదరులే మనిషికి పుట్టుక నుండి చనిపోయే వరకు మేదరుల అవసరం ఉంటుందన్నారు.రాష్ట్ర కోశాధికారి పాత కోటి ఉమా శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న పరిస్థితులను బట్టి మీరు మంచిగా చదువుకొని అత్యున్నత పదవులను పొంది నలుగురికి ఆదర్శంగా నిలవాలని కొనియాడారు.రాష్ట్ర ప్రచార కార్యదర్శి పారాసాని రమాకాంత్ మాట్లాడుతూ మన మేదరి మహేంద్ర బంధువులు రాజకీయాలలో అడుగులు వేయాలని మేదరులందరూ ఐక్యమత్యంగా ఉంటే సాధించలేనిది ఏది లేదని రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మేదరి బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగా చిగుళ్లపల్లి రమేష్ కుమార్ జన్మదిన వేడుకలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్,చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య







వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 8 నగర నిజం :వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ జన్మదిన వేడుకలు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బసంత్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రమేష్ కుమార్ అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు చిగుళ్లపల్లి రమేష్ కుమార్ నివాసానికి తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ స్వయంగా వెళ్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కూడా రమేష్ కుమార్ నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హెల్పింగ్ హ్యాండ్ టీమ్ నాయకులు, రమేష్ కుమార్ అభిమానులు బిజెఆర్ చౌరస్తాలో రమేష్ కుమార్ ను గజమాలతో సత్కరించారు. అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి బసంత్ ఫంక్షన్ హాల్ లో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ... గత 25 ఏళ్లుగా వికారాబాద్ పట్టణ రాజకీయాలలో క్రియాశీలంకంగా పనిచేస్తూ.. రమేష్ కుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా, తన సతీమణి చిగుళ్లపల్లి మంజుల రమేష్ వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా దంపతులు ఇద్దరు వికారాబాద్ పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ



రాయికల్ జులై 8( నగర నిజం ) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో మంగళవారం దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవికిరణ్,ఐ ఈ ఆర్ పి సృజన ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ లక్కడి రాజు రెడ్డి, రమేష్ సి ఆర్ పి కూడకాల రవీందర్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్‌ల పంపిణీ



రాయికల్ జులై 8( నగర నిజం ) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్ కళాశాలలో మంగళవారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపల్లి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. బాసర ట్రిబుల్ ఐటీ లో సీట్ సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి ఆదిరెడ్డి మండలజు శ్రీనివాస్ కనపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జులై, 8,(నగర నిజం): వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ చౌరస్తా వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జయంతి వేడుకలను గజ్వేల్ కాంగ్రెస్ ఇంచార్జ్ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆదేశాలనుసారం ఘనంగా నిర్వహించడం జరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేయడం జరిగింది తన రాజకీయ ప్రస్తావన యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా ప్రారంభించి అంచెల అంచెలు గా ఎదిగి రెండుసార్లు పిసిసి అధ్యక్షులుగా ప్రతిపక్ష నేతగా ముఖ్యమంత్రిగా ఓటమి ఎరుగని నేతగా నాలుగో సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఆరుసార్లు శాసనసభ్యునిగా ఎన్నికై ఎన్నో సేవలు అందించడం జరిగింది.ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఎండలో 1467 కిలోమీటర్ సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను తెలుసుకున్న ప్రజానాయకుడు వైయస్సార్ముఖ్యమంత్రిగా తొలి సంతకం ఉచిత విద్యుత్ ని పెట్టి జలజాజ్ఞ రైతు రుణమాఫీ చేసి రైతు నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు అలాగే ఆరోగ్యశ్రీ 108 104 నిరుపేదలకు వైద్యానికి దగ్గర చేసిన వ్యక్తి వైఎస్ఆర్ విద్యార్థులకు పీరియంబసిమెంట్ ఇచ్చి విద్యకు దగ్గర చేసిన వ్యక్తి వైయస్ఆర్ వృద్ధులకు 75 రూపాయల పెన్షన్ను 200 చేసినా ఘనత వైఎస్ఆర్ దిప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రజల వద్దకు వెళ్లే విధంగా ప్రజాపథం రచ్చబండలతో గ్రామ సమస్యలను తెలుసుకొని గ్రామ సభలు పెట్టి పరిష్కారానికి మార్గం చూపెట్టడం జరిగింది.రచ్చబండ కార్యక్రమానికి వెళ్తూ హెలికాప్టర్ దుర్మరణం చెంది మనకు దూరమైన ఆయన ఆశయం రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయాలని ఆయన ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బత్తుల పని చేద్దాం.ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మోనగారి రాజు, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వహిద్ ఖాన్, యాదగిరి, లక్ష్మణ్, తాజా మాజీ కౌన్సిలర్ సమీర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్, భాస్కర్,ఈదిగాని శివులు, రాజు యాదవ్, యూనుస్, కటకం రాజు, అరుణ్, యాదగిరి, రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# పాటల పల్లకినీ విజయవంతం చేద్దాం.ఉద్యోగాలు సాధిద్దాం

- తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక
- రాష్ట్ర కార్యదర్శి బండకాడి గణేష్.



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూలై, 8,(నగర నిజం): తెలంగాణ ఉద్యమంలో గోసి, గొంగడేసి ఆడి పాడి ఆంధ్ర వలస వాదుల పెత్తందారీ వ్యవస్థను ప్రతి ఒక్కరికి తెలిసేలా పాటలతో ఉద్యమాన్ని ఉధృతం చేసిన కళాకారులు నేడు దుర్భరస్థితిలో ఉన్నారు. గత ప్రభుత్వం ఉద్యమ కళాకారులను ఆదుకుంటామని సాంస్కృతిక సారధిలో 550 మందికి ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ అర్హులైన ఉద్యమ కళాకారులకు అన్యాయం జరిగింది అందరికీ తెలుసు.అలాగే ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఉద్యమ కళాకారులకు న్యాయం జరుగుతుందని ఆశతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉమ్మడి పది జిల్లాల్లో పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న ఉద్యమ కవి గాయకులు నేర్నాల కిషోర్ అన్న ఆధ్వర్యం లో ఈనెల 13న మెదక్ జిల్లాలోని టిఎన్జీవో భవన్లో ఏర్పాటు పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమ%శీ% జరుగుతుందని దానికి సంబంధించిన పోస్టర్ ను గజ్వేల్ ప్రెస్ క్లబ్ లో స్థానిక కళాకారుల తో కలిసి ఆవిషరించడం జరిగింది.తను మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ లో జరిగే పాటల పల్లకి లో 12 గంటలు కార్యక్రమానికి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు , అధికారులు అనధికారులు తెలంగాణ ఉద్యమ కవులు కళాకారుల పాల్గొనే ఈ సభ లో కళాకారుల జీవితం ఎలా ఉన్నది గోస, బాధలు ఆట, పాటల ద్వారా ప్రభుత్వానికి తెలిజేస్తూ తప్పకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కళాకారులను ఆదుకోవాలని సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇవ్వాలని చేసే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మన గజ్వేల్ నియోజకవర్గం నుంచి కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి సోము నరేష్, ఉపాధ్యక్షుడు సిరియాల్, దప్పు ప్రశాంత్,అక్కారం ఎల్లం, గణేష్, కనకరాజు, మల్లేష్ ,రమేష్ ,ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూలై, 8,( నగర నిజం): మున్సిపల్ పరిధిలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి మరియు గజ్వేల్ ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, డాకిరెడ్డి బుచ్చిరెడ్డి, ప్రణయ రాజశేఖర్ రెడ్డి, తీగుల్ గ్రామ అధ్యక్షులు ఉప్పల ప్రవీణ్ గుప్తా, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హనుమండ్ల నాగరాజు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలయ్య గారి రాజు, షేర్ల భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవి గౌడ్, రవి , మిందె నరేష్, అలీ, మహేష్, కాంగ్రెస్ కార్యకర్తలు ,ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగదేవపూర్ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన జె. కృష్ణారెడ్డి



జగదేవపూర్ మండలం, జూలై,8,(నగర నిజం): జగదేవపూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా జె. కృష్ణారెడ్డి, పదవీ బాధ్యతలు చేపట్టిన తదానంతరం ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., మేడమ్ ని కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేడమ్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మృతురాలికి నివాళులర్పించి కుటుంబానికి 5వేలు రూ ఆర్థిక సాయం అందచేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఎర్వ సాయి యాదవ్



వనపర్తి జిల్లా నగర నిజం జులై 8 వనపర్తి మండల పరిధిలోని అప్పయిాపల్లి కీర్వతాండకు చెందిన లావుడియా శ్యామల మృతురాలకి చెందిన తాండ వాసుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశల మేరకు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఏర్వ సాయి యాదవ్ మంగళవారం రోజున ఇంటికి చేరుకొని మృతి దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం కల్పించి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది మరియు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఎర్వ సాయి సాయి యాదవ్ తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అభిమానులు తదితరులు ఉన్నారు.

# మృతుడు కుటుంబానికి అండగా నిలిచిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



కల్వకుర్తి: నగర నిజం జులై 8 కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మున్సిపాలిటీ మూడవ వార్డు, తిలక్ నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన కప్ప అంజి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయాన్ని కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు అన్న ద్వారా తెలుసుకున్న లిఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కకొస్తే ఫార్మ్ హౌస్ రాసిస్తాదన్నది ఎవరు!

**మీడియాపై దాడులు చేస్తే ఊరుకునేది లేదు : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.**



మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్: మీడియాపై దాడులు చేస్తామంటే సహించేది లేదని చేస్తే తెలంగాణ సెంటిమెంట్ ను వారి అవసరానికి వాడుకుంటున్న బీఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెబుతామని కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మనోహరాబాద్ లో మంగళవారం ఆయన మాట్లాఫుతూ బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ, ఆంధ్ర విభేదాలు మళ్లీ తెరపైకి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని పార్టీ సంక్షోభంలో పడగానే ఇవన్నీ గుర్తుకు వస్తున్నాయని విమర్శించారు. వ్యక్తులు, మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏబీఎన్ రాధాకృష్ణ తెలంగాణలో పుట్టిన నిజామాబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి అని, వారు తెలంగాణలో ఉండొద్దా..? ఎవరిని పడితే వాళ్ళని బెదిరిస్తారా..? అని నిప్పులు చెరుగారు. ఏబీఎన్ రాధాకృష్ణ మీడియాకు మా కార్యకర్తలు, మేము అండగా ఉంటామన్నారు. ఎవరైనా దాడులు చేస్తే బట్టలు ఊడదీసి ఊరికే దాకా కొడతాం అని హెచ్చరించారు. ఎప్పుడో బీహార్ నుంచి వచ్చిన రావులే సత్యమైన తెలంగాణ వాదులా..? మరి ఇక్కడ పుట్టిన వాళ్ళ పరిస్థితి ఏమీటన్నారు. మీ రాజ్యమా..? అంతా మీ ఇష్టమా..? అని బీఆర్ఎస్ నేతల తీరుపై ధ్వజమెత్తారు. ఈరోజు మీడియా ముందుకు వచ్చి చిల్లర మాటలు మాట్లాడుతూ ఎగురుతున్న బీఆర్ఎస్ నాయకులు, మరి ఆరోజు మీడియాకు ఆంక్షలు పెట్టిన విషయం గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఇంకా ఎన్ని ప్రయత్నాలు చేసినా బీఆర్ఎస్ పార్టీ ముందుకు రాదన్నారు. మీడియా ముందుకు వచ్చి చిల్లర మాటలు మాట్లాడుతూ ఎగురుతున్న బీఆర్ఎస్ నాయకులు, మరి ఆరోజు మీడియాకు ఆంక్షలు పెట్టిన విషయం గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఇంకా ఎన్ని ప్రయత్నాలు చేసినా బీఆర్ఎస్ పార్టీ ముందుకు రాదన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లావికాంగ్రెస్ పార్టీ ఆంజనేయులు గౌడ్, తీగల హరికృష్ణ, మహిపాల్ రెడ్డి ,పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి , మన్నే ధర్మేంద్ర, జావేద్ పాషా, చంద్ర శేఖర్, శశిబుషన్ మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జోహార్ వై.ఎస్.ఆర్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి,

**76 వ జయంతి వేడుకలు**



కూకట్పల్లి జూలై 08,(నగర నిజం ప్రతినిధి) :కె పి హెచ్ బి కాలనీ టెంపుల్ బస్టాప్ నందు కూకట్పల్లి వై.ఎస్.ఆర్ అభిమాన సంఘం సభ్యులు శేరి సతీష్ రెడ్డి, బండి మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి, ఉపేందర్ రెడ్డి, జి.ఎల్.రెడ్డి, అరవింద్ రెడ్డి, తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్పల్లి నియోజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టి.పి.సి. సి వైస్ ప్రెసిడెంట్, బండి రమేష్ టీ.పీ.సి.సి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల దేశాల్ , ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పుష్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాగిరెడ్డి, సంజీవరావు, యాదగిరి, మేకల మైకేల్, కొండల్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, సునీల్ యాదవ్, అస్మత్ బై, పులి శివ గౌడ్,బచ్చు రాజేశ్వరరావు, గంధం రాజు, బచ్చు మళ్ళీ, గోవింద్ గౌడ్, అలీ, శంకర్, రేష్మ, సంధ్య, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, సతీష్ గౌడ్, జెర్రిపాటి రాజు, చిటకూరు కృష్ణ, మహమ్మద్, మస్తాన్ రెడ్డి, ఎక్స్ కౌన్సిలర్ చంద్రశేఖర్, మల్లికార్జున్ యాదవ్, మధు గౌడ్, మేకల రమేష్, బాలరాజు, ప్రసన్నకుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్, ఫణింద్ర కుమార్, అరుణ్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత, మారుతి, లక్ష్మి, కూకట్పల్లి వై.ఎస్.ఆర్ అభిమాన సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ మెంబెర్స్, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, టెంపుల్ కమిటీ మెంబెర్స్,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



# పసిపిల్లలకు ప్రమాదకరంగా మారిన గుంత

**అంగన్వాడి కేంద్రంలోకి మంచినీరు సైతం నెలరోజులగా బంద్**





మహేశ్వరం జులై 08 (నగరనిజం) :అధికారుల నిర్లక్ష్యంతో మంచినీటి పైప్లైన్ గుంత పసిపిల్లలకు ప్రమాదకరంగా మారడంతో పాటు అంగన్వాడి కేంద్రంలోకి మంచినీరు సైతం నెల రోజుల నుండి సరఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంగన్వాడీ సిబ్బంది ఆరోపిస్తున్నారు. కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రం ముందు గత నెల రోజుల క్రితం మిషన్ భగీరథ పైప్లైన్ పగిలిపోవడంతో పైపును అతికించడానికి గుంత తీసి రంధ్రాన్ని మూసి వేయకుండ అలాగే వదిలేయడంతో వర్షాలు కురుస్తున్న తరుణంలో గుంతలోకి వర్షం నీరు చేరడంతో మిషన్ భగీరథు నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ మార్గం వెంట నిత్యం పసిపిల్లలు అంగన్వాడి కేంద్రంలోకి వెళ్తుంటారు స్థానిక ప్రజల సైతం అంగన్వాడి కేంద్రంలోకి పసిపిల్లలను వదిలిపెట్టడానికి వచ్చి పోతుండటంతో ప్రమాదకరంగా మారిందని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ గుంతను వెంటనే పూడ్చాలని గ్రామస్తులు పలు మార్లు పంచాయతీ కార్యదర్శిని కోరినప్పటికీ స్పందన లేకపోవడంతో వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పసిపిల్లల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోని ప్రమాదకరంగా మారిన గుంటను మూసివేయాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# సుల్తాన్‌పల్లిలో వివాదాస్పద భూములను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

**సర్వే నంబర్లు 129,142 లోని గూగుల్లో ప్రభుత్వ సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు**







రాజేంద్రనగర్, జూలై 8(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని సుల్తాన్ పల్లి వద్ద వివాదాస్పద ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సర్వే నంబర్లు 129,142 లోని సుమారు 25 ఎకరాల భూములను స్వాధీనం చేసుకొని అందులో ప్రభుత్వ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. శంషాబాద్ మండలం లోని సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీ సర్వే నంబర్లు 129,142 లోని సుమారు 25 ఎకరాల భూముల కు సంబంధించి రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రభుత్వానికి మధ్యన వివాదం నెలకొన్న విషయం తెలిసిందే.సర్వే నంబర్లు 129,142 లోని 25 ఎకరాల భూములు ప్రభుత్వానికి చెందిన అంటూ గ్రామానికి చెందిన కొందరు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సుల్తాన్ పల్లి వద్ద వివాదాస్పద భూములు ప్రభుత్వానికి చెందిన అంటూ సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన రెవెన్యూ సిబ్బంది సుల్తాన్ పల్లి వద్ద వివాదాస్పద ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అట్టి భూముల్లో ప్రభుత్వ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు.

# శ్రీ మహేశ్వరి సమాజ్ మహిళా మండల్ దిల్‌సుఖ్‌నగర్ ఆధ్వర్యంలో ఈనెల 8, 9వ తేదీలలో రాఖీ అండ్ టీజ్ మేళా





దిల్‌సుఖ్‌నగర్ ,జూలై. 8. (నగరనిజం) : శ్రీ మహేశ్వరి సమాజ్ మహిళా మండల్ దిల్‌సుఖ్‌నగర్ ఆధ్వర్యంలో చైతన్యపురి న్యూ మారుతి నగర్ లోని కమ్యూనిటీ హాల్లో రాఖీ అండ్ టీజ్ మేళ ఈనెల 8, 9వ తేదీలలో కొనసాగనున్నది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద గృహ ఉపకరణాలు, డెకరేటివ్ ఐటమ్స్, గిఫ్ట్ ఐటమ్స్, బెడ్ షీట్స్, రాఖీస్, స్నాక్స్ డెలిషియస్ లైవ్ ఫుడ్, డిజైనర్ వేర్, ఫ్యాషన్ యాక్సిసోరీస్, ఇమిటేషన్ జ్యువలరీ, వెస్టన్ వేర్, కిడ్స్ వేర్, సారీస్ అండ్ డ్రెస్సెస్, ఫుట్వేర్, దాండియా డ్రెస్, జ్యువలరీ ఎంతో మంచి క్వాలిటీతో అందుబాటు ధరల్లో లభిస్తున్నాయని అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి వివిధ ప్రాంతాలలో ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇవన్నీ అహ్మదాబాద్, బొంబాయి నుండి వస్తాయని అన్నారు. కావున ఈ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీకు నచ్చిన ఐటమ్ ను ఎంపిక చేసుకోమని కోరారు.






# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ సరూర్ నగర్‌లో వనమహోత్సవం






సరూర్ నగర్ / నగరనిజం: లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ సరూర్ నగర్ లో వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అశోకుడు చెట్టు నాటించాడని ఆ కాలం గురించి చెప్పుకుంటాం అప్పటినుంచి ఇప్పటివరకు పర్యావరణాన్ని కాపాడడానికి నిరంతరం చెట్లు నాటుతూనే ఉన్నారు. జాగృతి అభ్యుదయ సంఘం, స్వచ్ఛభారత్ జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ ఆఫీసర్ యశశ్రీ సమక్షంలో విద్యార్థులు పాఠశాల దగ్గర నుంచి ర్యాలీగా బయలుదేరి పురవీధుల గుండా అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం మొక్కలు నాటుపెట్టి వాటి సంరక్షణ బాధ్యతలను ఒక్కొక్క క్లాస్ వారికి అప్పగించడం జరిగింది. వన మహోత్సవం కార్యక్రమం పేరు మీద నిర్వహించిన పోటీలలో విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల సహకారంతో మొక్కలను పాఠశాలకు తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వచ్ఛభారత్ మిషన్ జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ ఆఫీసర్ యశశ్రీ మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా జీవించడానికి స్వచ్ఛతను పాటించాలని పరిశుభ్రమైనటువంటి జీవన విధానాన్ని అలవాటు చేసుకుంటే రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించగలుగుతామన్నారు. జాగృతి అభ్యుదయ సంఘం భావన శ్రీనివాస్ మాట్లాడుతూ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ డాక్టర్ కడారి చంద్రశేఖర్ రెడ్డి చేసే కార్యక్రమాలు విద్యార్థుల్లో అవగాహనతో పాటుగా మంచి మార్పుకు నాంది పలుకుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న, ప్రముఖ యోగ గురువు గోపాల్ దాస్, రాము, అనిత, శోభన్ బాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలు





దిల్‌సుఖ్‌నగర్, జులై 8 (నగర నిజం) : దక్షిణ శిరిడిగా పేరు గాంచిన శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దిల్ సుఖ్ నగర్ సాయిబాబా దేవాలయం గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని సాయి బాబా దేవాలయం చైర్మన్ శ్యామ్ కుమార్ తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకోవాలని కమిటీ సభ్యులు కోరారు.36 సంవత్సరాలుగా దిల్షుక్ నగర్ సాయి బాబా దేవాలయం లో గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని చైర్మన్ తెలిపారు. 9 నుండి 11 తేదీ వరకు గురు పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు.సరూర్ నగర్ సీఐ సైది రెడ్డి గురు పూర్ణిమ కు సంబందించిన ఏర్పాట్లలను పరిశీలించి ,కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయం అడ్వైజరీ కమిటీ చైర్మన్ వనం యాదయ్య గుప్తా, మాజీ చైర్మన్లు ఊర నరసింహ గుప్త, గుండ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సరూర్నగర్‌లో ఘనంగా మూన్ వాకర్ డాన్స్ స్టూడియో 12వ వార్షికోత్సవ వేడుకలు





సరూర్నగర్/ నగర నిజం : మూన్ వాకర్ డాన్స్ స్టూడియో 12వ వార్షికోత్సవ వేడుకలు సరూర్నగర్ సాయి కృష్ణ నగర్ లో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ నోత్యాలతో అందర్నీ ఆకట్టుకున్నారు. అనంతరం మూన్ వాకర్ డాన్స్ స్టూడియో ఫౌండర్ అండ్ చైర్మన్ చక్రి జాక్సన్ మాట్లాడుతూ గత 12 ఏళ్ల నుండి ఇంతే ఘనంగా వార్షికోత్స వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12 ఏళ్లు విజయవంతంగా ముగించుకొని 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఇలాగే ప్రతి సంవత్సరం వార్షికోత్స వేడుకలను నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసామని తెలిపారు. అయితే ఈ ప్రోగ్రాం లో పార్టిస్పేట్ చేయడానికి అమెరికా నుండి ముగ్గురు విద్యార్థులు వచ్చారని వాళ్లకి ఆన్లైన్లో రెగ్యులర్ క్లాసులు తీసుకుంటున్నాని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లిదండ్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# బడంగ్ పేట్ కమిషనర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన బీజెపి నేతలు

## అక్రమార్కులకు వంత పాడుతున్నారని ఆరోపణలు





బడంగ్ పేట్ జులై 8 (నగర నిజం) : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అవినీతి లో కూడకపోయిందని బీజెపి నేతలు ఆరోపించారు. కమిషనర్ వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా కార్పొరేషన్ కార్యాలయం ముందు ఆందోళన దిగారు. అనంతరం రోడ్డు పై అర్ధ నగ్నంగా బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న బీజెపి నేతలను అరెస్టు చేసి మీర్ పేట్ పోలీస్ స్టేషన్ తరలించారు పోలీసులు.అక్రమార్కులకు, కబ్జాదారులకు, బడంగ్ పేట్ మున్సిపల్ కమిషనర్ కొమ్ముకాస్తున్నారని మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి మండిపడ్డారు.అక్రమాల పై ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఉన్నత అధికారుల ఆదేశాలు సైతం లెక్కచేయడం లేదని ఆరోపించారు.కార్పొరేషన్ అధికారులే అక్రమ దారులను ప్రోత్సహిస్తూ,అడ్డదారి లో పర్మిషన్ లు ఇస్తూ, ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని లక్షల అవినీతి చేస్తూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఒక అవినీతిమయంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపల్ కాలనీ పార్కు స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణం చేస్తున్న వాటి పై ఫిర్యాదు చేసిన కమిషనర్ పట్టించుకోవడంలేదని వారిని ప్రోత్సహించే విధంగా ఎవరు ఇస్తున్నారని మండిపడ్డారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న అక్రమాల పై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఫిర్యాదు చేసిన అక్రమ ఆగడం లేదని కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్ల గూడ రామకృష్ణారెడ్డి ఆరోపించారు.అక్రమ వెంచర్ల కు డబ్బులు తీసుకుని అక్రమార్కులకు అధికారులు వంత పాడుతున్నారని రామ కృష్ణా రెడ్డి అన్నారు.వీటన్నింటిపై చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన దిగుతామని బీజెపి నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రె మల్లేష్ యాదవ్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్లస్టర్ 2 బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి, బిట్టు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గొలుసు దొంగతనం



హయత్‌నగర్, 08 జూలై 2025 (నగరనిజం): హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గొలుసు దొంగతనానికి సంబంధించి మరో సంఘటన చోటుచేసుకుంది. కోహెడలోని స్వగృహ కాలనీకి చెందిన పసుల నర్సమ్మ అనే గృహిణి బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు లాక్కొని పరారయ్యారు.సాయంత్రం 7 గంటల సమయంలో, ఆమె తన మూడవ కుమారుడు ఇంటి నుంచి నడుచుకుంటూ రెండవ కుమారుడి ఇంటి వైపు వెళ్తుండగా, బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమెను ఆపి ఇబ్రహీంపట్నం దారి అడిగారు. మాట్లాడుతున్న సమయంలోనే వారిలో ఒకరు ఆమె మెడలో ఉన్న సుమారు 1.5 తులాల బంగారు పూసలతడ్డు గొలుసును లాక్కొని పరారయ్యాడు.ఈ ఘటనపై హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దుండగులను పట్టుకునేందుకు పోలీసు బృందాలు ఏర్పాటయ్యాయి. సీసీ కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించి నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# గురుపౌర్ణమి వేడుకలను విజయవంతం చేయండి : చంద్రగిరి రమేష్ గౌడ్



సైదాబాద్ , జూలై,8,(నగర నిజం) :ఈనెల 10వ తేదీన జరగబోయే గురుపౌర్ణమి వేడుకల్లో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ, మహా ప్రసాదం స్వీకరించి బాబాగారి ఆశీస్సులు పొందగలరని మనవి చేసారు. ఉ. 6. నుండి పూజ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి . తద్వారా మ. 12 గంటలకు మహా ప్రసాదం ఉంటుంది అని సైదాబాద్ లోని సాయిరాం కాలని,శివ గంగ థియేటర్ ఎదురుగా ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా టెంపుల్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె. మాధవ రెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. రాజపతి ముదిరాజ్ మరియు ట్రెజరర్ చంద్రగిరి రమేష్ గౌడ్ అన్నారు.

# బి.ఎన్.రెడ్డి నగర్ టిడిపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేతృత్వంలో ఉచితంగా విద్యా సామగ్రి పంపిణీ






బి.ఎన్.రెడ్డి నగర్, 8, జూలై 2025 (నగర నిజం) : బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్‌లోని ఎన్జీవోస్ కాలనీలో ఉన్న ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంఎంజి ఫౌండేషన్ , బి.ఎన్.రెడ్డి నగర్ టిడిపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్‌బుక్స్, పెన్సిల్స్, పెన్స్, స్కేల్స్, బిస్కెట్లు మరియు అల్పాహారం తీసుకోవడానికి స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా సామాజిక కార్యకర్త శ్రీదేవి మరియు టిడిపి సీనియర్ నేత రేటినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. వారిద్దరూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.కార్యక్రమంలో స్కూల్ టీచర్లు జయమ్మ, నాగరాజు, ప్రసన్న, సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ సహకారం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు.

# వైయస్సార్ లేని లోటు ఎవరూ పూడ్చలేనిది
## -గడ్డం శేఖర్ యాదవ్ -

**హైదరాబాద్ లో దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించిన గడ్డం శేఖర్ యాదవ్**





రాజేంద్రనగర్, జూలై 8(నగరనిజం ప్రతినిధి):దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ అభిప్రాయపడ్డారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం రాజశేఖర్ రెడ్డి చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ పంజాగుట్ట చౌరస్తాలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కెవిపి రామచంద్రరావు, గిడుగు రుద్రరాజు, ఎమ్మెల్యేలు అంజన్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పార్టీ జిల్లా ఇన్చార్జి శివసేనారెడ్డి తో కలిసి రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడిన గడ్డం శేఖర్ యాదవ్.... కాంగ్రెస్ నాయకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన ఘనత దివంగత రాజశేఖరరెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి మరణం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం దేశంలోనే తొలిసారిగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకానికి శ్రీకారం చుట్టిన ఘనత రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని గడ్డం శేఖర్ యాదవ్ చెప్పారు.

NN NEWS
నగర నిజం

NN
NEWS
నగరనిజం